TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 72 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.06.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## ముగిసిన మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి అంత్యక్రియలు



తుంగతుర్తి :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అంత్యక్రియలు శనివారం అధికార లాంఛనాలతో జరిగాయి. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రానికి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమాన నేతను చూసేందుకు భారీగా తరలిరాగా.. భారీ జనసంద్రం మధ్య అంతిమయాత్ర సాగింది. తుంగ తుర్తిలోని తన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు చేశారు. మండల కేంద్రంలోని దామోదర్‌రెడ్డి నివాసంలో ఆయన భౌతికకాయాన్ని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుమారుడు సర్వోత్తమ్ రెడ్డిని పరామర్శించారు. కాగా, రాంరెడ్డి దామోదర్ రెడ్డి(73) ఈనెల ఒకటో తేదీ రాత్రి తుదిశ్వాస విడిచిన విషయం విదితమే.

ఆయన మృతదేహానికి ఎమ్మెల్యేలు మందుల సామేలు, జగదీశ్‌రెడ్డి, బాలునాయక్, బత్తుల లక్ష్మా రెడ్డి, వేముల వీరేశం, జైవీర్‌రెడ్డి, యశస్విని రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంతరావు, ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్, కోటిరెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, వేనేపల్లి చందర్రావు, బూడిద బిక్షమయ్య గౌడ్, సూర్యాపేట జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అనురాధ, బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మి, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ సభ్యులు సరిత, తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి, జ్ఞానసుందర్, యుగంధర్, పాల్వాయి రజిని, బైరు వెంకన్న, ఇటికాల చిరంజీవి, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, గుడిపాటి నర్సయ్య తదితరులు నివాళులర్పించారు. దామోదర్‌రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గంతో పాటు సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేశారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా ప్రజలకు సేవలందించారు. నాలుగు దశాబ్దాలపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాల్లో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారు.

## ప్రయాణికుల జేబులు కొల్లగొట్టాలని చూడటం దుర్మార్గం: కేటీఆర్



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: హైదరాబాద్ నగరంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్టీసీ బస్సుల్లో చార్జీలను పెంచుతున్నట్లు శనివారం సాయంత్రం టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించింది. ఈ నిర్ణయంతో సామాన్య ప్రజలు ఒక్కసారిగా షాక్ తిన్నారు. ఇప్పటికే పెరిగిన చార్జీలతో తీవ్ర ఇబ్బందులు పడుతుండగా.. తాజాగా తీసుకున్న నిర్ణయం పేద, మధ్య తరగతి ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీంతో ఆర్టీసీ తీసుకున్న నిర్ణయం పై రాజకీయ విమర్శలు ప్రారంభం అయ్యాయి. ఇందులో భాగంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదిగా స్పందిస్తూ.. ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుపై మండిపడ్డారు.

ఆయన తన ట్వీట్‌లో.. సిటీ బస్సు చార్జీలను ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఒకేసారి 10 రూపాయలు పెంచి జంట నగరంలోని పేద మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్న రేవంత్ రెడ్డి నిర్ణయాలు దుర్మార్గమైనవి. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో అల్లాడుతున్న తరుణంలో.. ప్రతి ప్రయాణికుడిపై నెలకు 500 రూపాయల అదనపు భారం మోపితే బడుగు జీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికే విద్యార్థుల బస్ చార్జీలు, టీ-24 టికెట్ చార్జీలను పెంచింది చాలదన్నట్టు.. ఇప్పుడు కనీస చార్జీపై కనికరం లేకుండా 50 శాతం టిక్కెట్టు ధరలను పెంచడం రేవంత్ అసమర్థ విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు.

## ఆధ్యాత్మిక యాత్రలో రజనీకాంత్




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఒక భారీ చిత్రం షూటింగ్ పూర్తిచేసి, మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును మొదలుపెట్టే ముందు మానసిక ప్రశాంతత కోసం సూపర్‌స్టార్ రజనీకాంత్ ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకుంటారని తెలిసిందే. తన ఆనవాయతీని కొనసాగిస్తూ ఆయన మరోసారి హిమాలయ యాత్ర చేపట్టారు. 'కూలీ' చిత్రం చిత్రీకరణను ఇటీవల ముగించుకున్న ఆయన, 'జైలర్ 2' షూటింగ్ ప్రారంభానికి ముందు వారం రోజుల పాటు హిమాలయాల్లో గడపనున్నారు. ఈ యాత్రలో భాగంగా రజనీకాంత్ రిషికేశ్‌లోని ఆశ్రమంలో బస చేస్తూ బద్రీనాథ్, మహావతార్ బాబాజీ గుహ వంటి పవిత్ర స్థలాలను దర్శించుకున్నారు. హిమాలయాల ప్రకృతి సౌందర్యం నడుమ ఆయన ధ్యానంలో ఉన్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎంతో సింపుల్ గా ఉన్న రజనీ రోడ్డు పక్కన అల్పాహారం తీసుకుంటూ కనిపించారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం ఇక్కడికి రావడం వల్ల ఒక కొత్త అనుభవం లభిస్తుంది. ప్రపంచమంతటికీ ఆధ్యాత్మికత చాలా అవసరం. అదే మనిషికి తృప్తిని, ప్రశాంతతను ఇస్తుంది" అని పేర్కొన్నారు. భగవంతుడిపై విశ్వాసం జీవితంలో సమతుల్యతను అందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## హైదరాబాద్ లో దంచి కొడుతున్న భారీ వర్షం..



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైదరాబాద్ నరగంలో ఆదివారం తెల్లవారుజామున భారీ వర్షం ప్రారంభం అయింది. నిన్న రాత్రి నుంచి చల్లని వాతావరణం ఏర్పడగా.. ఈ రోజు ఉదయం ఉన్నట్టుండి.. ఒక్కసారిగా భారీ వర్షం కురుస్తుంది. దీంతో నగరంలోని లోతట్టు ప్రాంతాల్లు పూర్తిగా జలమయం అయ్యాయి. ఇప్పటికే నల్లటి మేఘాలు నగరం మొత్తం కమ్మేయగా.. ప్రస్తుతం.. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, లక్డీకపూల్, ట్యాంక్ బండ్, అమీర్ పేట్, సోమాజీగూడ, కోటి ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తుంది. ఊహించని ఈ భారీ వర్షంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ట్యాంక్ బండ్ పై నిమజ్జనాల కోసం దుర్గ మాత విగ్రహాలతో వచ్చిన వారు పూర్తిగా వర్షంలో తడిసి పోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఇదిలా ఉంటే ఈ రోజు హైదరాబాద్ నగరంతో పాటు, తెలంగాణలోని అన్ని జిల్లో మోస్తారు నుంచి భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ప్రస్తుతం నగరంలో భారీ వర్షం కురుస్తుండడంతో అప్రమత్తం అయిన జీహెచ్ఎంసీ, హైడ్రా సిబ్బంది రంగంలోకి దిగింది.

## రూ.1.84 లక్షల కోట్లు ఎవరివి?



అహ్మదాబాద్ : అమృత్ తెలంగాణ: బ్యాంక్‌లు, విత్త, బీమా సంస్థల్లో లక్షల కోట్ల రూపాయల ఖాతాదారుల సొమ్ము మూలుగుతోంది. ఎవరూ క్లెటయిమ్ చేయకుండా ఉన్న నగదు విలువ రూ. 1.84 లక్షల కోట్లుగా ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అర్హులైన హక్కుదారులు ఈ సొమ్మును తీసుకోవాలని మంత్రి సూచించారు. శనివారం అహ్మదాబాద్‌లో 'మీ సొమ్ము – మీ హక్కు' క్యాంపెయిన్‌ను నిర్మలా సీతారామన్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ అన్‌క్లెయిమ్డ్ సొమ్మును అర్హులైన వారికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాంక్‌ల్లో డిపాజిట్లు, బీమా, ప్రావిడెంట్ ఫండ్, షేర్లు తదితర వాటిల్లో వివిధ రూపాల్లో రూ. 1.84 లక్షల కోట్లు అన్‌క్లెయిమ్డ్ సొమ్ము పోగుబడి ఉందని మంత్రి తెలిపారు. ఈ మొత్తాలను వచ్చే మూడు నెలల్లో సరైన వ్యక్తులకు చేరేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ మొత్తం భద్రంగా ఉందని, సరైన పత్రాలు సమర్పించి నగదు పొందాలని హక్కుదారులకు సూచించారు. ఈ సొమ్ముకు ప్రభుత్వం కస్టోడియన్‌గా వ్యవహరిస్తోందన్నారు. దీర్ఘకాలంలో నగదును ఎవరూ క్లెయిమ్ చేయకపోవడం వల్ల ఒక సంస్థ నుంచి ఇంకో సంస్థకు బదిలీ అవుతుంటాయని మంత్రి చెప్పారు. బ్యాంకుల నంచి ఆర్‌బిఐకి, సెబీ నుంచి ఇంకో సంస్థకు ఇలా చేరుతుంటాయని పేర్కొన్నారు. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల కోసం ఆర్‌బిఐ ఉద్గామ్ పోర్టల్‌ను రూపొందించిందన్నారు. ఇందులో డిపాజిట్‌దారులు తమ అన్‌క్లెయిమ్డ్ మొత్తాలను గుర్తించవచ్చన్నారు. ఈ పోర్టల్ ద్వారా పౌరులు తమకు చెందిన నగదును క్లెయిమ్ చేసుకొనేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులపై ఉందన్నారు. అవసరమైతే బ్యాంకులు గ్రామాల్లో స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ఆర్థిక మంత్రి కానుభాయ్ దేశాయ్, వివిధ బ్యాంకులు, ఆర్థిక శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## వెంటనే ఆ దగ్గు మందును వాడడం ఆపేయండి!




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: తమిళనాడులోని కాంచీపురం జిల్లాకు చెందిన శ్రేసన్ ఫార్మా మే నెలలో తయారు చేసిన 'కోల్డ్‌రిఫ్ సిరప్'ను వాడటం వెంటనే ఆపేయాలని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ప్రజలను హెచ్చరించింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో అనేక మంది పిల్లల మరణానికి ఈ సిరప్ వినియోగంతో సంబంధం ఉందన్న నివేదికల నేపథ్యంలో.. బ్యాచ్ SR-13 కు చెందిన ఈ ఔషధంలో మూత్రపిండాల వైఫల్యానికి కారణమయ్యే డైథిలిన్ గ్లైకాల్ అనే విషపూరిత పదార్థం కలుషితమై ఉండే అవకాశం ఉందనే దానిపై దర్యాప్తు జరుగుతోంది. పారాసెటమాల్, ఫినైల్ఫ్రైన్ హైడ్రోక్లోరైడ్, క్లోర్‌ఫెనిరమైన్ మలేట్‌లు కలిగి ఉన్న ఈ ఔషధంలో విషపూరితమైన డీఈజీ కలిపినట్లు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదకరమైన బ్యాచ్ ఉత్పత్తిని ఎవరైనా కలిగి ఉంటే, వెంటనే స్థానిక అధికారులకు లేదా టోల్-ఫ్రీ నంబర్ 1800-599-6969 ద్వారా తెలంగాణ DCAకి నివేదించాలని అధికారులు ప్రజలను కోరారు. ప్రజా భద్రతను నిర్ధారించడానికి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లకు ప్రభావిత బ్యాచ్ యొక్క ఏవైనా స్టాక్‌లను గుర్తించి, వాటి సరఫరాను నిలిపివేయడానికి ఫార్మసీలు, హెూల్‌సేల్ వ్యాపారులు, ఆసుపత్రులను అప్రమత్తం చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. తదుపరి ఆరోగ్య ప్రమాదాలను నివారించడానికి పౌరులు, రిటైలర్లు, ఆరోగ్య సంరక్షణ సంస్థలు అప్రమత్తంగా ఉండాలని అలాగే అనుమానిత నిల్వలు కలిగి ఉంటే తెలపాలని అథారిటీ విజ్ఞప్తి చేసింది.

## మాటల్లేవ్..లొంగిపోవాల్సిందే



రాయ్ పూర్:అమృత్ తెలంగాణ: దేశంలో మావోయిస్టుల అంతవే లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రం ఆ వైపుగా చర్యలు తీసుకుంటున్నది. మావోయిస్టులు చర్చలకు సిద్ధమంటున్నా.. మోడీ సర్కారు మాత్రం ససేమిరా అంటోంది. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలూ జరపదని కీలక వ్యాఖ్యలు చేశారు. వారు ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామనీ, పునరావాసం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారనీ, ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను ఆయన హెచ్చరించారు.

## విజయ్ ప్రచార రథం సీజ్ చేసిన పోలీసులు..



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఇటీవల తమిళనాడులోని కరూర్ ప్రాంతంలో ప్రముఖ సినీ నటుడు, టీవీకే పార్టీ అధినేత విజయ్ నిర్వహించిన సభలో జరిగిన తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనలో 41 మంది మరణించగా, 80 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తమ విచారణను వేగవంతం చేసింది. ఈ కేసు విచారణ కొనసాగుతుండగానే, విజయ్‌కు మరో షాక్ తగిలింది. కరూర్ సభ జరగడానికి కొన్ని గంటల ముందు విజయ్ ప్రచార రథం ఇద్దరు యువకులను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వారు తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, తాజాగా ఆ ప్రచార రథాన్ని స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌ను విచారిస్తున్నారు.

# బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు

**బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు**
**కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన**
**బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**
**బోథ్ నియోజకవర్గం : కాంగ్రెస్ పార్టీలో చేరిన టెంబి మాజీ ఎంపీటీసీ**
**సిడం భీంరావు, టెంబి మాజీ సర్పంచ్ దిగంబర్ జాదవ్**

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన టెంబి మాజీ ఎంపీటీసీ సిడం భీంరావు, టెంబి మాజీ సర్పంచ్ దిగంబర్ జాదవ్ ఆయనతో పాటు ఆత్రం గోపాల్, పెందుర్ మారుతి, సిడం సురేష్, ఆత్రం రాంపాల్ తదితరులు చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని, అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరైనా వారిని గెలిపించే బాధ్యత అందరిది అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రజా పాలనలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మర్రి దేవన్న, యొల్కర్



దూదే రావు, రబ్దే దినేష్, రబ్దే సునేకిరణ్, నిస్తే గురు, బొందిడి మాజీ సర్పంచ్ ఆడే జనార్ధన్, యండి సద్దాం తదితరులు ఉన్నారు

# ఎన్నికల నియమావళి కారణంగా సోమవారం ప్రజావాణి రద్దు: - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున, సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఎలక్షన్ కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం నిలిపివేస్తున్నామని , కోడ్ ముగిసిన తర్వాత యథావిధిగా తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు.



నిర్మల్ జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

# బీఆర్ఎస్ పార్టీ కీ మరో జలక్

**కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌట మాజీ MPTC మాజీ ఉపసర్పంచ్**
**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్.....**

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : నేరడిగొండ మండలంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ మండలంలోని కౌట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జనగే శ్రీధర్ మరియు మాజీ ఉపసర్పంచ్ మంగలి రవి బీఆర్ఎస్ నాయకులు జనిగే పోచన్న. బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీలో సాధారణంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటిరాజశేఖర్ రెడ్డి, ఇట్టెడి రాజురెడ్డి, రవీందర్



రెడ్డి,పురుషోత్తం రెడ్డి, రామచందర్ రెడ్డి,నాగభూషణ్ రెడ్డి,సున్నపు శ్రీనివాస్,పాలెపు పోశెట్టి,మెరుగుజగదీశ్వర్ రెడ్డి, లెనిన్ రెడ్డి ,శేఖర్ రెడ్డి,మౌలానా, రాహేల్,ఆసిఫ్,పులిలక్ష్మణ్, యువ నాయకులు ఎండి సద్దాం తదితరులుఉన్నారు.

# రోడ్డు కు ఇరు వైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మ లను నరికిన ఆర్టీసీ డ్రైవర్ కొండయ్య




రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్న ఆర్టీసీ డ్రైవర్ కొండయ్య

నిర్మల్ జిల్లా అక్టోబర్ 5 అమృత్ తెలంగాణ ఆదివారం సారంగాపూర్ మండలం లోని గొల్లమాడ నుండి నిర్మల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు రోడ్డు కు ఇరువైపుల చెట్ల కొమ్మలు అడ్డం గా బస్సు కు తగులు కుంటూ బస్సు అద్దాలు పగులుతున్నాయి కావున బుధవారం, శనివారం వచ్చే అల్ట్ డ్రైవర్ ఇప్ప కొండయ్య, ఆదివారం రోజున సారంగాపూర్ మండలం తాండ్ర. జి గ్రామ సమీపంలో మహాలక్ష్మి టెంపుల్ దాటిన తర్వాత పెరిగిన చెట్ల కొమ్మ లను తొలగించి సేవ దృపతన్నిచాటుకున్నారు. గత వారం రోజుల క్రితం గొల్లమడ గ్రామ సమీపంలో రోడ్డుపై అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను కూడా ఇదేవిధంగా నరికి వేయడం జరిగింది బస్సు రాక పోకలకు ఇబ్బంది కలగకుండ తొలగించడం జరిగింది బస్సు లో ఉన్న ప్రయాణికులు గ్రామస్తులు డ్రైవర్ కు కృతజ్ఞతలు తెలిపారు . గత రెండు సంవత్సరాలనుండి నిర్మల్ నుండి గొల్లమాడకు డ్యూటీనిర్వహిస్తున్న రు. డ్రైవర్ ఇప్ప కొండయ్య



చెట్ల కొమ్మలను తొలగిస్తున్న ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్

పలువురి మన్ననలు పొందారు. శభాష్ అనిపించుకుంటున్నాడు

# దౌర్జన్యానికి పాల్పడుతూ, అటవీ అధికారుల పై దాడి చేసిన కేసులలో ప్రధాన నిందితుడిపై పిడి యాక్ట్ నమోదు - ఇచ్చోడ సీఐ బండారి రాజు

**నిందితుడు షేక్ అల్తాఫ్ S/O అహ్మద్ అల్తాఫ్ అరెస్టు, చర్లపల్లి జైలుకు తరలింపు.**
**షేక్ అల్తాఫ్ ఇదివరకే బెదిరింపులు, దౌర్జన్యం, ప్రభుత్వ అధికారుల పై దాడి కేసులలో ప్రధాన నిందితుడు**
**ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు 11 కేసులలో ప్రధాన పాత్ర.**
**పదేపదే నేరాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఏర్పాటు, పీడీ యాక్ట్ నమోదు**
**అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, మాదకద్రవ్యాలపై ప్రత్యేక నిఘా.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి బెదిరింపులకు పాల్పడుతూ, రైతుల స్థలాలను కబ్జా చేస్తూ, ప్రభుత్వ అధికారుల విధులను నిర్వర్తించకుండా వారిపై దాడులకు పాల్పడుతూ అక్రమాలకు పాల్పడుతున్న ఇచ్చోడ మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన షేక్ అల్తాఫ్ అనే వ్యక్తి ఇచ్చోడ మండలంలోని పలు గ్రామాలలో రైతులను దౌర్జన్యానికి గురి చేస్తూ, అక్రమంగా భూములను రాయించుకుంటూ, అమాయకులను మోసం చేస్తూ, అటవీ అధికారులపై పోలీసు అధికారులపై దాడులకు పాల్పడుతూ ఇప్పటివరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు పదకొండు కేసులు నమోదు చేసినట్లు ఇచ్చోడ సీఐ బండారి రాజు తెలియజేశారు. నిందితుడు షేక్ అల్తాఫ్ ను ఈరోజు పిడి యాక్ట్ కేసులోచర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఇతనిపై దౌర్జన్యం కేసులు భూములను అక్రమంగా రాయించుకున్న కేసులు ఫారెస్ట్ అధికారులపై దాడి కేసులు ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు ఇప్పటివరకు 11 నమోదు అయినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టాన్ని చేతిలోకి తీసుకొని ప్రభుత్వ అధికారులపై దాడులు చేసే ఇలా ఉసిగొలిపిన వ్యక్తులు దాడులకి పాల్పడిన వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమయనమైన అని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తప్పు చేసిన వారికి జిల్లా పోలీసు యంత్రాంగం ఇలా పీడీ యాక్ట్ సైతం నమోదు చేయడానికి వెనకాడబోదని తెలిపారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వారిపై రౌడీయిజం చేసే వారిపై, గంజాయి రవాణా, గంజాయితో వ్యాపారం, మాదకద్రవ్యాల వ్యాపారం మరియు ఆర్థిక నేరస్తులు వైట్ కలర్ నేరస్తులపై జిల్లా పోలీసు యంత్రాంగం నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటూ అణిచివేయడం జరుగుతుందని తెలిపారు.




# బీడీ కాలనీ సొసైటీ కార్యవర్గం ఏకగ్రీవం





అమృత్ తెలంగాణ మెట్ పల్లి అక్టోబర్ 05 బీడీ కాలనీ సొసైటీ సంఘం నూతన అధ్యక్ష కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.నూతన అధ్యక్షులుగా తూముల లింగమూర్తి. ఉపాధ్యక్షులుగా రాంపల్లి రాజేంద్రప్రసాద్. కార్యదర్శిగా పరంకుశం లక్ష్మీనరసయ్య .బోధకం శంకర్.న్యాయ సలహాదారులుగా అడ్వకేట్ మన్నె గంగాధర్.క్యాషియర్ అల్లాడి ప్రణయ్ కుమార్. రాపర్తి కిరణ్.గౌరవ అధ్యక్షులు రంగు సంపత్ గౌడ్. కార్యవర్గ సభ్యులుగా రవి గౌడ్.కామటి రాజకుమార్.కర్ణవత్తుల బాబు.ఈర్నాపెల్లి ప్రశాంతు. లు ఏకగ్రీవంగా ఎన్నికల జరిగింది తమను ఏకగ్రీవంగా ఎన్నిక చేసేందుకు సంఘ సభ్యులను కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎన్నికైన వారిని సంఘ సభ్యులు ఘనంగా శాలువతో సన్మానం చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో అక్షయ్ కుమార్,హరికృష్ణ,శ్రీను, ధర్మేందర్,తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతోత్సవం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మాల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కీర్తిశేషులు కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి 96 వ జయంతి ఉత్సవాలు మాల సంక్షేమ సంఘ భవనం, ఆదిలాబాద్ న్యూ హౌసింగ్ బోర్డ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ కొప్పుల రమేష్ మాట్లాడుతూ స్వర్గీయ వెంకట స్వామి మాలలకు ఎన్నో హక్కులను సాధించి పెట్టారని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని తెలిపారు. వెంకటస్వామి గారిని గుడిసెల వెంకటస్వామి గారు అని అంటారు. ఎందుకంటే అబిడ్స్ ఎదురుగా తాజ్ మహల్ హోటల్ ముందు ఉన్న గుడిసెల వారిని తొలగించవద్దని ఉద్యమం చేయడం జరిగింది. బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ తోడు నీడగా ఉండేవాడు. కార్మికులకు పనికి తగిన వేతనం ఇప్పించారని ,ఎస్సీ ఎస్టీలు అన్ని రంగాలలో ప్రాతినిధ్యం వహించేటట్లుగా చూశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్, అధ్యక్షులు మేకల మల్లన్న మాజీ అధ్యక్షులు సురం భగవాండ్లు సీనియర్ నాయకులు సింగరి అశోక్ అసోసియేట్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర రాళ్ల బండి శంకర్ , నాయకులు చిలుక పోచ్చన్న ,తొగరి ప్రకాష్,అయితే పోచ్చన్న,సంటి రవి గారు,బుచ్చిబాబు,



కాక వెంకట స్వామికి పూలమాల వేస్తున్న
మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్

మాదాసు అర్జున్, మల్లెల అశోక్,ఇందూరు రాములు తదితరులు పాల్గొన్నారు

# పొట్ట లక్ష్మీ నర్సయ్య మృతి కి సంతాపం తెలిపిన సెంట్రింగ్ లేబర్ యూనియన్

మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 05 పట్టణం లో ని సెంట్రింగ్ లేబర్ సంఘం సభ్యుడు పొట్ట లక్ష్మీ నర్సయ్య పది రోజుల క్రితం మరణించగా సంఘం సాధారణ సమావేశం రోజున సంఘం అధ్యక్షుడు పొట్ట ప్రసాద్ ఆధ్వర్యం లొ రెండు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యుల కు సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ లక్ష్మి నర్సయ్య మరణం తీరని లోటు అని మన సంఘం సభ్యులు ప్రతి ఒక్కరూ మనకు అందుబాటులో ఉన్న ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లొ సెంట్రింగ్ లేబర్



యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జానయ్య యాదవ్ కి సన్మానం..

భువనగిరి : అమృత్ తెలంగాణ: టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వట్టే జానయ్య యాదవ్ ను ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు యాదమల్లయ్య యాదవ్ తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, డిసిసిబి డైరెక్టర్ సూర్యనారాయణ యాదవ్, రాసాల దత్తు సత్తి యాదవ్, జిల్లా నాయకులు పర్వత మహేష్, కల్లూరి మచ్చ గిరి యాదవ్, బొంగు పుల్లయ్య యాదవ్ లు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నెరడిగొండ మండలంలోని తేజపూర్ గ్రామానికి చెందిన ఏలతండ్రి, బడల శ్రీకాంత్ రెడ్డి మేన మామ స్వర్గస్తులైన విషయం మరియు రెడ్ల గిరూమ్ బాయి స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారికిm కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి పలకరించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# బాంబే టైలర్ షాపును ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఇచ్చొడ మండల కేంద్రానికి చెందిన షేక్ అలీముద్దీన్ గత 25 సంవత్సరాల నుండి బాంబే జెంట్స్ టైలర్స్ గా కొనసాగుతూ ఈరోజు నూతనంగా ఏర్పాటు చేసిన బాంబే లేడీస్ టైలర్ షాపు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమాని ఎమ్మెల్యే ని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిసిన కన్నుగుట్ట విడిసి సభ్యులు




అమృత్ తెలంగాణ: బోథ్ మండలంలోని కన్నుగుట్ట గ్రామ విడిసి సభ్యులు ఈరోజు నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో గల శబరిమాత ఆలయం వద్ద షెడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా షెడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

## 32 ఏళ్ల అపూర్వ కలయిక..



తిమ్మాజిపేట :అమృత్ తెలంగాణ: తిమ్మాజీపేట మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992 - 93 తరగతి బ్యాచ్ చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 32 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడో స్థిరపడి ఉన్న వారంతా ఒకచోట కలుసుకొని గత జ్ఞాపకాలను నెమరువేస్తున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి జీవన స్థితిగతులను తెలుసుకొని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మివిద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అప్పారావు, శివలింగం, స్వరూప రాణి, పూర్వ విద్యార్థులకు కొౖట మధు, పర్వేజ్ ఖాన్, లక్ష్మణ్, జోగు శేఖర్, నరేందర్, రాజ వర్ధన్ రెడ్డి, సత్యశిలరెడ్డి, చంద్రయ్య సాధన రెడ్డి, శ్రీలక్ష్మి, మధురిక, మాధవి, తదితరులు ఉన్నారు.

## ఓటు చోరిపై సంతకాల సేకరణ



చారకొండ అమృత్ తెలంగాణ : దేశవ్యాప్తంగా ఓటు చోరీపై సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో ఓట్ చోరీ పై సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బలరాం గౌడ్, మాజీ జెడ్పిటిసి భీముడు నాయక్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీపతిరావు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్, మహిళా సంఘం నాయకులు నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 24/7 ఆస్పత్రి విధుల్లో ఒక్కరుండడమేంటి ?



బెజ్జంకి :అమృత్ తెలంగాణ: 24/7 ఆస్పత్రిలో విధుల్లో ఒక్కరుండడంమేంటని కలెక్టర్ హైమావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టాఫ్ నర్స్ పద్మ ఒక్కరే విధులు నిర్వహిస్తుండడంతో ఇతర సిబ్బంది విధుల్లో ఉండేల చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని అదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నాగార్జునసాగర్ నియోజక వర్గంలో ఆత్మబంధు




పెద్దవూర : అమృత్ తెలంగాణ: ఆత్మబంధుఎప్పటికీ మీతోనే కార్యక్రమంలో భాగంగా మన సాగర్-మెరుగైన సాగర్ అంటున్న బుసిరెడ్డి పాండన్నా. నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ అంత్యక్రియలు అనంతరం బడుగు, బలహీన వర్గాలప్రజలకు అండగా నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని, పలు మండలాల పరిధిలో గల వివిధ గ్రామాల్లో నిరుపేదలు మరణించారని తెలుసుకొని వారి కుటుంబాలకి అండగా నిలిచారు. జానపాటి సైదమ్మ అనుముల మండలం, హాజారిగూడెం,పిట్టల కిష్మమ్మ తిరుమలగిరి సాగర్ మండలం శిల్గాపురం, సిలివేరు జోగయ్య గుర్రంపోడు మండలం చామలేడు,మొక్కోజి రామేశ్వరమ్మ గుర్రంపోడు మండలం ఎర్రడ్ల గూడెం,అప్పల రమణమ్మ నిడమనూరు మండలం నందికొండవారి గూడెం, బొప్పని మంగమ్మ తిరుమలగిరి సాగర్ మండలం బడాయిగడ్డ,కామల్ల నాగమ్మ త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామానికి చెందిన వారు స్వర్గస్తులు అయ్యినారని తెలియగానే వారి కుటుంబాలకి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మబంధు కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్క కుటుంబానికి 100 చొప్పున భోజనాలు పంపించారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్స్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరారు.నిరుపేదలని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ ఆత్మబంధు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు.. వ్యక్తి మృతి




భిక్కనూర్ : అమృత్ తెలంగాణ: మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో 44వ జాతీయ రహదారిపై కారు రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వ్యక్తి మరణించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఆర్టీవో చెక్ పోస్ట్ దాటిన తర్వాత మొదటగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా వాహనంపై ఉన్న ఇద్దరు యువకులు మనోహర్, నిశాంత్ లకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం మరో ద్విచక్ర వాహనంపై సీతాఫలాలు అమ్ముకుంటున్న లక్ష్మీ నగర్ తాండ గ్రామానికి చెందిన శంకర్ ( 55 ) ను ఢీకొనగా ఆయన అక్కడికక్కడే మరణించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన యువకులను ఆస్పత్రికి తరలించారు. అనంతరం మరణించిన శంకర్ పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో అజాగ్రత్తగా నడిపి కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## బతుకమ్మ వేడుకల్లో విషాదం..నవ వధువు మృతి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నిర్మల్ జిల్లా భైంసా మండలం వానల్పాడు గ్రామంలో బతుకమ్మ వేడుకల్లో విషాదం నెలకొంది. వానల్పాడు గ్రామంలో శనివారం రాత్రి జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఇటీవల గ్రామానికి చెందిన రాజుతో పెండ్లి అయి రుషిత అత్తారింటి తొలి బతుకమ్మ వేడుకల్లో భాగంగా తోటి మహిళతో ఆటపాటలతో బతుకమ్మ ఆడింది. కొద్దిపాటి ఆరోగ్య సమస్యలతో ఉన్న రిషిత, తలనొప్పితో ఇంటి బాట పట్టింది. గమనించిన కుటుంబీకులు స్థానికంగా చికిత్స అందించి, భైంసా పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. చికిత్సలు అందించేలోపే నవవధువు మృత్యువాత పడింది. నవ వధువు మృతి బాధిత కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ విజయం సాధించాలి.







అమృత్ తెలంగాణ మెట్ పల్లి అక్టోబర్ 05: స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకంగా మెట్పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో విస్తృత సమావేశం నిర్వహించిన జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహంపై చర్చించి, ప్రతి గ్రామంలో పార్టీ బలం పెంపుదల, కార్యకర్తల సమన్వయం, ప్రజలతో నిరంతర సంబంధం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గారు మాట్లాడుతూ "తెలంగాణ ప్రజల మనసులో బీఆర్ఎస్ అంటే విశ్వాసం, అభివృద్ధి, శాంతి.. మన నాయకుడు కేసీఆర్ రాష్ట్ర నిర్మాణం నుంచి ప్రతి ఇంటికి అభివృద్ధి పథం చూపారు.. తెలంగాణను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు ఆయన దూరదృష్టికి నిదర్శనం. రైతు, విద్యార్థి, మహిళ, కార్మికుడు ు ప్రతి వర్గం బీఆర్ఎస్ పాలనలో గౌరవంగా బతికాడు" అని తెలిపారు.. అలాగే ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ు "ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా మరిచిపోయారని. 420 హామీలతో ప్రజలకు కలలు చూపి ఇప్పుడు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. రైతు రుణమాఫీ ఎక్కడుంది? యువతకు ఇచ్చిన భరోసా ఎక్కడ? ఒక్క మాట నిలబెట్టుకోలేదు అని తీవ్రంగా విమర్శించారు.."22 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. పాలన పూర్తిగా స్తంభించింది. ప్రజలు ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో గులాబీ జెండా ఎగరడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ

"బీఆర్ఎస్ పార్టీ ప్రజలతో మమేకమైన ఉద్యమ పార్టీ. మన లక్ష్యం అధికారంలో ఉండటం కాదు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే. మనం అందరం కలసి పనిచేస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని. ప్రతి గ్రామంలో, ప్రతి గడపలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి. కేసీఆర్ చేసిన సేవలను గుర్తు చేయండి. ప్రజలు బీఆర్ఎస్ పక్షమే తీర్పు ఇస్తారు" అన్నారు.

అలా కాంగ్రెస్ పార్టీపై విమర్శిస్తూ ు

"వాళ్ల ఇచ్చిన హామీలు అన్ని కాగితాలపైనే మిగిలిపోయాయయని.

ప్రజలకు కాంగ్రెస్ ఎలక్షన్స్ సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రజలకు ఇవ్వాల్సిన హామీలను భాకి కార్డులు రూపంలో నాయకులకు అందచేశారు..

ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఒకే స్వరంతో స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

ఈ సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల బీఆర్ఎస్ నాయకులు,మాజీ సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేత కేశవాపూర్

### యువత క్రీడల్లో రాణించాలి.. క్రీడాస్ఫూర్తితో దురాలవాట్లు దూరం కావాలి,





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 5 ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండిగ్రామంలో నెలరోజుల నుండి నడుస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ సందర్భంగా ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్ గారు హాజరయ్యారు.. టోర్నమెంట్లో విజేతగా నిలిచిన శ్రీ మణికంఠ పౌల్ట్రీ ఫార్మ్ కేశపూర్ రన్నర్ గా నిలిచిన లగన్ టీం మూలరాంపూర్ టీంలకు రాజేందర్ శుభాకాంక్షలు తెలుపుతూ యువకులు క్రీడల్లో రాణించడంవల్ల శారీరకంగా,మానసికంగా దృఢంగాఉంటారని స్నేహ భావంపెరుగుతుందని,ఇలాంటి టోర్నమెంట్లు మునుముందు ఇంకాజరుపుతూ యువకులను దురాలవాట్లకు దూరంచేయాలని రాజ్ కుమార్ అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎద్దండి మాజీఉపసర్పంచ్ బట్టు శేఖర్, యూత్ లీడర్ అఖిల్,ఆర్గనైజర్లు ప్రవీణ్,సికిందర్,మజ్ను,సుమన్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం







ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 5 వేములకుర్తి గ్రామం లో పెద్దమ్మ తల్లీ వార్షికోత్సవ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకొని అన్నదానం కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్, పంతంగి వెంకటేష్ యాదవ్ ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కోటగిరి వెంకటస్వామి,ఓబీసీ మండల అధ్యక్షులు మాలేపు శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు సున్నం రాజేష్,పొన్నం గణేష్ నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## లోకల్ స్మార్ట్ ప్రారంభించిన బోరించు శ్రీకాంత్ రెడ్డి




ప్రారంభిస్తున్న బోరించు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస ఆదిలాబాద్ లో నూతనంగా ఏర్పాటుచేసిన లోకల్ స్మార్ట్ డెలివరీ సర్వీసును తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. మావల లోని వారి నివాసంలో డెలివరీ సంస్థ నిర్వాహకులు బచ్చన్న వారి మిత్రబృందం సభ్యులతో కలిసి లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లోకల్ స్మార్ట్ డెలివరీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి ని శాలువాతో సన్మానించి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వశక్తిని నమ్ముకుని ఇలాంటి స్టార్టప్ బిజినెస్ లు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. మంచి సేవలు అందించి వినియోగదారుల నమ్మకాన్ని చురగొని వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. ప్రారంభమైన ఎన్నో చిన్న చిన్న స్టార్ట్ అప్ లు నేడు అత్యంత ఆధారనీయమైన సంస్థలుగా మారాయని అన్నారు. కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, అట్ల గోవర్ధన్ రెడ్డి, రెండ్ల రాజన్న, ఎండి ఆఫ్సర్, ఎస్కె రహీం, సమీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు మరో నెల రోజులు ఆపాలి..



జన్నారం :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికలు మరో నెల రోజులు ఆపాలని బీసీ సంక్షేమ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య అన్నారు. ఆదివారం జన్నారంలో పత్రికా విలేకరులతో మాట్లాడారు. గవర్నర్ కి పంపిన బిల్లులు మూడు నెలలు గడిస్తే అవి ఆమోదం పొందినట్లు అవుతుందన్నారు. ఆ బిల్లుల ప్రకారంగా ఎన్నికలు నిర్వహించవచ్చు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పట్టుదలతో ఉన్న పక్షంలో అసెంబ్లీ ఆమోదం పొందిన బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకునే గడువు వరకు వేచి ఉంటే బాగుంటుందనీ అధికార పార్టీ నేతలు చెబుతున్న విధంగా పెండింగ్ బిల్లులపై రాష్ట్రపతి గవర్నర్లు మూడు నెలల్లోగా తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాలి. లేదంటే అవి ఆమోదం పొందినట్లు భావించాలని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు చెప్పిన విషయం తెలిసిందే అన్నారు. మొదటి రెండు పర్యాయాలు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు ఆర్డినెన్సు రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్నాయి. ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో 50% పరిమితికి మించి రిజర్వేషన్ల అమలుపై అసెంబ్లీ ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్లో ఉంది. మరో 25 రోజులైతే ఆ బిల్లును పంపి 90 రోజులు అవుతుంది. అందువల్ల దీనితోపాటు సుప్రీంకోర్టు, రాష్ట్రపతి నుంచి వచ్చే స్పందనల కోసం మరో నెల వేచి చూస్తే బాగుంటుందని ఈ సందర్భంగా బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తరఫున కోరుతున్నామనీ అన్నారు. ఇప్పటికే రెండు సంవత్సరాల నుంచి ఆగిన స్థానిక సంస్థల ఎన్నికలు మరొక నెల రోజులు ఆగగానే నష్టపోయేది ఏమీ లేదన్నారు. బీసీ కులాల వారికి రిజర్వేషన్లలో న్యాయం జరగాలంటే తప్పనిసరిగా రిజర్వేషన్లు అమలు కావలసిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో- కన్వీనర్ కడార్ల నరసయ్య , బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరాముల కొండయ్య , ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంద్ర పురుషోత్తం , మహేంద్ర సంఘం జన్నారం మండల నాయకుడు కోడిజుట్టు రాజయ్య , జన్నారం మండల పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# కందేపికి అరుదైన జాతీయ పురస్కారం..



రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కందేపి ప్రసాద్ రావు సతీమణి డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ అరుదైన జాతీయ పురస్కారం ను ఆదివారం హైదరాబాదులో అందుకున్నారు. స్వాతంత్ర అమృత్యోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని రాణీ ప్రసాద్ స్వాతంత్రానికి సంబంధించి 75 చిత్రాలను తయారు చేశారు. అందులో స్వాతంత్రోద్యమ కవితలు స్వాతంత్ర అమరవీరుల చిత్రాలు జాతీయ పతాకాలు భారతదేశ చిత్రపటాలను తయారుచేసి రెండు ఎగ్జిబిషన్ సైతం నిర్వహించారు. ఈ పురస్కారం విషయమై రాణీ ప్రసాద్ ను సంప్రదించగా తాను దక్షిణాఫ్రికాలో గాంధీజీ నివసించిన జైలును అతడు ద్వారా అనుభవించిన కష్టాలను చూసి తెలుసుకున్న విషయాలను గాంధీ ని రైలులో నుండి తెల్లదొరలు తోపివేసిన దర్బన్ రైల్వే ప్లాటు ఫారం చూసిన విషయాలను జ్ఞాపకం తెచ్చుకున్నారు.

గాంధీజీ గురించి స్వాతంత్ర వీరుల గురించి చాలా రచనలు చిత్రాలు అందించిన డాక్టర్ కందేపి రాణీప్రసాద్ హైదరాబాదులో గాంధీ ఇన్స్పిరేషనల్ పురస్కారాన్ని అందుకోవడంతో వైద్యులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# బహుజనుల ఆశాజ్యోతి కాక..



జన్నారం : అమృత్ తెలంగాణ: బహుజనుల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడు కాకా వెంకటస్వామి అని మాల మహానాడు మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల సురేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో కాకా వెంకటస్వామి జయంతి ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కాకా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివలర్పించారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాక చేసిన సేవలు మరువలేనివని అన్నారు అతని ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ,సంఘము నాయకులు బోట్ల సంజీవ్, భూమన్న, తౌటు సంజీవ్, పద్మారావు, బీసీ సంఘం తదితరులు పాల్గొన్నారు నాయకులు గోపి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మధుర జ్ఞాపకాల ఆత్మీయ కలయిక




కోహెడ :అమృత్ తెలంగాణ: పూర్వ విద్యార్థుల సమ్మేళనం గతాన్ని, వర్తమానాన్ని, భవిష్యత్తును కలిపే బావోద్వేగ వారధి అని చెప్పవచ్చు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 సంవత్సరంలో పదోతరగతి పూర్తయిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని వెంకటేశ్వర గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్న తనంలో బోధించిన గురువులను పూలమాలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే తమ చిన్నతనంలో చదువు పూర్తయిన తర్వాత జీవిత లక్ష్యాల సాధనలో వివిధ ప్రాంతాలలో స్థిరపడి ఉద్యోగాలు, వ్యాపారాలు, కుటుంబ బాధ్యతలతో గడుపుతున్న తీరును ఒకరికొకరు చర్చించుకున్నారు. తరగతి గదిలో చిన్నతనంలో చేసిన అల్లరులను, గురువులు నేర్పిన విద్యాబుద్ధులను నెమరువేసుకున్నారు. అలాగే 21 సంవత్సరాల అనంతరం ఒకరినొకరు కలుసుకొని ఆటపాలతో సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో 2003-2004 సంవత్సరం పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సంతోషంగా ఉంది..

తరగతి గదిలో చేసిన అల్లరులను మరోమారు పంచుకున్న తీరు మరింత ఆనందాన్ని ఇచ్చింది. ఈ కలయికతో చిన్ననాటి మిత్రులను కలుసుకోవడం వారి బాగోగులను తెలుసుకోవడం మానసిక ఉల్లాసాన్ని కలిగించింది.

# ఎద అందాలతో రామ్ చరణ్ హీరోయిన్ రచ్చ




బాలీవుడ్ నటి ఈషా గుప్తా గ్లామర్ సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో హాట్ అండ్ బోల్డ్ అందాలను వడ్డిస్తూ క్రేజ్ సంపాదించుకుంది. నటిగానే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూ కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ తేజ్ నటించిన వినయ విధేయ రామ చిత్రంలో స్పెషల్ అపియరెన్స్ తో ఈ భామ తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. ఈ స్పెషల్ సాంగ్ లో ఈషా అందాల బోరతకు కుర్రకారు ఫిదా అయ్యారు. నిజం చెప్పాలంటే ఈ హార్ట్ పాప గ్లామర్ షో చూస్తే తట్టుకోవడం కష్టమే. అందాలను విందు చేయడంలో ఈషా స్టైలే వేరు. న్యూడ్ గా కనపడటం ఈషాకు కొత్తేమీ కాదు. టూ పీస్..బికినీ.. అర్ధనగ్న- నగ్న పోజులు అంటూ ఎప్పటికప్పుడూ హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే తాజాగా ఈ భామ తన కొత్త గ్లామర్ పిక్స్ ను అభిమానులతో పంచుకుంది. బ్లాక్ అండ్ వైట్ కలర్ ఫొటోస్ ను షేర్ చేసింది. ఇందులో ఈషా బ్లాక్ డ్రెస్ లో కనువిందు చేసింది. క్లీవేజ్ షో ట్రీట్ ఇచ్చింది. ఉప్పొంగే ఎద అందాలను చూపిస్తూ యూత్ కు ఈ చలికాలంలో వేడి పుట్టించింది. వారి హృదయాలను పిండేసింది. ఇక ఈ ఫొటోస్ కు స్టార్ డస్ట్ నైట్స్ అంటూ క్యాప్షన్ జొడించింది. ఇంకా ఆ నడుము సొగసు చూపిస్తున్న విధానం మైండ్ బ్లోయింగ్. అలా తన క్లీవేజ్ అందాలతో కుర్రకారుని మరోసారి కట్టిపడేసింది. ఇక ఇది చూసిన నెటిజన్స్ ఆగుతారా... ఆమె కామెంట్ బాక్స్ లో ఫైర్ గుర్తులతో నింపేశారు. కొంత మంది హార్ట్ ల వర్షం కురిపించారు. ఇక మరికొంత మంది సూపర్ గా సెక్సీగా ఉన్నారు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ కెరియర్ విషయానికొస్తే.. మోడల్ గా స్టార్ట్ చేసి ప్రస్తుతం బాలీవుడ్ హీరోయిన్ గా కెరీర్లో రాణించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే ప్రస్తుతం సరైన సినిమాలు లేక ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తోందిగానీ.. గతంలో వరుస హిందీ చిత్రాల్లో నటించి కుర్రకారును తనవైపు తిప్పుకుంది. సినిమాలే కాకుండా ఈషా టీవీషోల్లోనూ పాల్గొంటుంది. అలాగే వెబ్ సిరీస్ లలోనూ నటిస్తోంది. 2020 రిజెక్ట్ ఎక్స్ వెబ్ సీరిస్ లోకి అడుగుపెట్టింది.

# వారం గ్యాప్‌లో ఆమె జాతకం తేలిపోనుంది!



టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్, కన్నడంలో ఎక్కువ సినిమాలు చేసిన ముద్దుగుమ్మగా నిలిచింది. రెజీనా టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. పలువురు టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోలతో సినిమాల్లో నటించింది. కానీ స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం ఈ అమ్మడికి దక్కలేదు. దాంతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ సొంతం చేసుకోకుండానే టాలీవుడ్‌లో మీడియం రేంజ్ హీరోయిన్‌గా నిలిచింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కకున్నా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతుంది. 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్? ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. రెజీనా రెండు మూడు హిందీ సినిమాలు చేసినప్పటికీ పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. సౌత్ సినిమాల్లో ఇప్పటికే ఒక స్థాయిలో గుర్తింపు ఉన్న ఈ అమ్మడు బాలీవుడ్‌లో మరోసారి గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తుంది. రెజీనా త్వరలో రెండు హిందీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ నటుడు సన్నీ డియోల్ నటించిన 'జాట్' సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఆ సినిమాలో రెజీనా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఏప్రిల్ 24న జాట్ సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో రెజీనా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పాసయినట్లేనా.. జాట్ సినిమాతో పాటు రెజీనా హిందీలో మరో పెద్ద హీరోతో కలిసి నటించింది. సూపర్ హిట్ అయిన కేసరి సినిమా ఫ్రాంచైజీలో రాబోతున్న అక్షయ్ కుమార్ 'కేసరి చాప్టర్ 2' సినిమాలో రెజీనా నటించిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు చిత్ర యూనిట్ సభ్యులు ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. కానీ రెజీనా పాత్రను సస్పెన్స్‌గా ఉంచుతున్నారని తెలుస్తోంది. స్వతంత్ర్య ఉద్యమ సమయంలో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత బాధితుల కోసం పోరాడిన న్యాయవాది, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సి శంకరన్ నాయర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సి శంకరన్ నాయర్ భార్య పాత్రలో రెజీనా కనిపించబోతుంది అనే వార్తలు వచ్చాయి. కేసరి 2 సినిమాను ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి.

# 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్?



సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది. వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ. 39. 28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ. 160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది.




# తమిళ్ పీరియాడిక్ డ్రామాలో మృణాల్ కు క్రేజీ ఆఫర్!



దుల్కర్ సల్మాన్ తో హను రాఘవపూడి తెరకెక్కించిన ఎపిక్ లవ్ స్టోరీ 'సీతారామం'. 'యుద్ధం తో రాసిన ప్రేమకథ' అనే క్యాప్షన్ తో విడుదలైన ఈ మూవీ సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టింది. ఈ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ సీత పాత్రలో ఒదిగిపోయి నటించిన తీరు ప్రతీ ఒక్కరి హృదయాన్ని స్పృశించింది. దీంతో టాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో మృణాల్ సీతగా మారిపోయింది. ఈ మూవీ తరువాత భారీ క్రేజ్ ని దక్కించుకున్న మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తోంది. సెలెక్టివ్ గా సినిమాలు చేస్తూ తన ప్రత్యేకతని చాటుకుంటున్న ఈ మరాఠీ సోయగం తాజాగా తమిళంలో తెరకెక్కుతున్న క్రేజీ పాన్ ఇండియా మూవీలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది. టీవీ సీరియల్స్ తో నటిగా కెరీర్ ప్రారంభించిన మృణాల్ హీరోయిన్ గా భిన్నమైన పాత్రల్లో మాత్రమే నటించాలని కోరుకుంటోందట. అందులో భాగంగానే విభిన్నమైన పాత్రలకు కథలకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే తమిళ హీరో సూర్యతో 'సిరుతై' శివ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో పీరియాడిక్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్న మూవీకి మృణాల్ ఠాకూర్ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. స్టూడియో గ్రీన్ యువీ క్రియేషన్స్ బ్యానర్ పై కె.ఇ. జ్ఞానవేల్ రాజా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ మూవీలో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీ దిషా పటాని నటిస్తోంది. అయితే మరో కీలక పాత్రలో మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేసుకున్నారట. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లకు సంబంధించిన కీలక ఘట్టాల్లో మృణాల్ కీలకంగా కనిపించనుందని తెలుస్తోంది. రీసెంట్ గా దర్శకుడు శివ చెప్పిన స్టోరీ నచ్చడంతో మృణాల్ ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్ లో మృణాల్ సెట్ లోకి ఎంటర్ కానున్నట్టుగా తెలిసింది. దేవి శ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి వెట్రి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. హీరో సూర్య ఈ మూవీలో విభిన్నమైన గెటప్ లలో కనిపించి అబ్బుర పరచనున్నాడని తెలిసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com